## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమిపూజ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





వాస్తవాలు పలుకు DD9 వార్త

TGTEL/26/A2635

తెలుగు దినపత్రిక






హైదరాబాద్ | సంపుటి: 01 | సంచిక: 37 | 19-06-2026 శుక్రవారం | పేజీలు: 08 | వెల: 3/-


# రైతులకు శుభవార్త!

**జూన్ 30 నుంచి**
**'రైతు భరోసా' నిధుల విడుదల..**
**మధిరలో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ**
**వానాకాలం సాగుకు పెట్టుబడి సాయం**
**కాగితం లేని డిజిటల్ పాలనకు శ్రీకారం**
**తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు**
**సన్న వడ్ల సాగుపై రైతుల్లో ప్రత్యేక చైతన్యం**
**ఎరువుల కోటా కోసం**
**కేంద్రంపై ఢిల్లీ స్థాయిలో ఒత్తిడి**
**కేంద్రం నిర్దేశించిన కోటా**
**కంటే అధికంగా ధాన్యం సేకరణ**
**తుమ్మిడిహెట్టి బ్యారేజీ**
**ఎత్తుపై మహారాష్ట్ర మౌనం..**
**తదుపరి వ్యూహంపై మంత్రులతో సీఎం చర్చ**
**ఉపాధి హామీ స్థానంలో వచ్చే కొత్త**
**'వీబీజీ రామ్‌జీ' పథకంపై గుబులు**
**మెట్రో రైల్ రెండో దశ పనులు,**
**ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తత**
**మంత్రుల పనితీరుపై**
**సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సరికొత్త తీపి కబురు అందించింది. వానాకాలం సాగు పనులకు అండగా నిలిచేందుకు 'రైతు భరోసా' పెట్టుబడి సాయం నిధులను విడుదల చేయాలని నిర్ణయించింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సుదీర్ఘంగా సాగిన మంత్రివర్గ అనధికారిక సమావేశంలో ఈ మేరకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారు. జూన్ 30వ తేదీ నుంచే రైతుల ఖాతాల్లో ఈ నిధులను జమ చేయాలని మంత్రివర్గం ఒక తీర్మానానికి వచ్చింది. అధికారులు ఎవరూ లేకుండా కేవలం సీఎం, మంత్రులు మాత్రమే పాల్గొన్న ఈ ప్రత్యేక భేటీలో రాష్ట్రానికి సంబంధించిన పలు కీలకమైన రాజకీయ, పరిపాలనాపరమైన అంశాలతో పాటు కేంద్ర ప్రభుత్వ విధానాలపై సుదీర్ఘంగా చర్చించారు.రాష్ట్రంలోని రైతులకు అండగా నిలవడమే పరమావధిగా కాంగ్రెస్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. వానాకాలం (ఖరీఫ్) పంటల సాగు మిగతా 2లో..

# బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేయాలనుకున్నారు

**గులాబీ బాస్‌లపై సంచలన**
**ఆరోపణలు చేసిన కవిత**
**తాను జైల్లో ఉన్నప్పుడు కొందరు నేతలు**
**తన వద్దకు వచ్చారన్న కవిత**
**బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం**
**చేయాలనే ప్రతిపాదనతో వచ్చారని వెల్లడి**
**ఆ ప్రతిపాదనను తాను తీవ్రంగా**
**వ్యతిరేకించానన్న కవిత**
**పార్టీ కోసం ప్రాణాలు త్యాగం**
**చేయడానికి కూడా సిద్ధపడ్డానని వెల్లడి**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణ రాజకీయాల్లో మరోసారి ప్రకంపనలు మొదలయ్యాయి. ఇటీవల బీఆర్ఎస్ తో తెగదెంపులు చేసుకుని, సొంతంగా మిగతా 2లో..

# ఆర్టీసీ ఉద్యోగులకు గుడ్‌న్యూస్..

**జూలై 1 నుంచి 11 శాతం ఫిట్‌మెంట్**
**సమ్మె హామీ అమలు చేసిన ప్రభుత్వం**
**గుర్తింపు సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్**
**నాగర్‌కర్నూలు, పెద్దపల్లి డిపోల పనులు వేగవంతం**
**వేములవాడ, కథలాపూర్**
**బస్ స్టేషన్లకు త్వరలో శంకుస్థాపన**
**ములుగు బస్ స్టేషన్ నిర్మాణం త్వరగా పూర్తి**
**చేయాలని ఆదేశం**
**మహాలక్ష్మి పథకంపై ప్రత్యేక అధ్యయనం**
**ఈ-బస్సుల నిర్వహణపై సమగ్ర నివేదిక కోరిన మంత్రి**
**శంకర్ కుటుంబానికి రూ.1 కోటి సాయం, ఉద్యోగం**
**పెండింగ్ కారుణ్య నియామకాలు**
**పూర్తి చేయాలని ఆదేశం**
**దక్షిణాది రవాణా మంత్రుల**
**సమావేశానికి హైదరాబాద్ వేదిక**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఆర్టీసీ సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు ఆర్పీఎస్2021 ప్రకారం 11 శాతం ఫిట్ మెంట్‌ను ఈ ఏడాది జూలై 1 నుంచి అమలు చేయనున్నట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. గురువారం టీజీఎస్ఆర్టీసీ ఉన్నతాధికారులతో మిగతా 2లో..

# రైతు బీమా ఎగ్గొట్టే కుట్ర..

**బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన**
**పథకాలను కనుమరుగు చేయాలని**
**చూస్తున్నారన్న జీవన్ రెడ్డి**
**కాంగ్రెస్ నాయకులనే ప్రజలు**
**కనుమరుగు చేస్తారని వ్యాఖ్య**
**ఉన్న పథకాలను**
**చెడగొట్టొద్దని హితవు**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
తెలంగాణలో రైతు సమస్యలను అధికార కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో రైతు బీమా పథకాన్ని ఎగ్గొట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని మిగతా 2లో..

# ఖమ్మం బాలికకు అండగా ఉంటాం

**ఆస్పత్రిలో బాధితురాలిని పరామర్శించిన మంత్రి సీతక్క**
**బాలిక తల్లిదండ్రులకు రూ.5 లక్షల ఆర్థిక సాయం అందజేత**
**నిమ్స్ ఆస్పత్రిలో నిపుణులైన వైద్య బృందంతో శస్త్రచికిత్స**
**శస్త్రచికిత్స అనంతర పరిస్థితిపై మంత్రికి వివరాలు తెలిపిన వైద్యులు**
**కన్నీరుమున్నీరవుతున్న తల్లిదండ్రులకు ధైర్యం చెప్పిన మంత్రి**
**బాలిక చికిత్స, పునరావాసంపై ప్రభుత్వం ప్రత్యేక నిఘా**
**బాధితురాలికి సంపూర్ణ న్యాయం.. లీగల్ సర్వీసెస్ అథారిటీ భరోసా**
**సాధారణ జీవితంలోకి వచ్చే వరకు అండగా ఉంటామని మంత్రి హామీ**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
ఖమ్మం జిల్లాలో ఇటీవల జరిగిన అత్యంత ఘోరమైన లైంగిక దాడి ఘటనలో తీవ్రంగా గాయపడి, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స పొందుతున్న మైనర్ బాలికకు వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్స (సర్జరీ) పూర్తి చేశారు. ఈ ఘోర ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం మిగతా 2లో..

# నీట్ అభ్యర్థులకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం

**విద్యార్థులు హాల్ టికెట్**
**చూపిస్తే చాలు..**
**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**
**తెలంగాణలోని 24 నగరాల్లో**
**208 పరీక్షా కేంద్రాలు**
**720 మార్కులకు పరీక్ష..**
**సబ్జెక్టుల వారీగా ప్రశ్నల వివరాలు**
**ఈసారి టెస్ట్ బుక్‌లెట్ ఇంటికి**
**తీసుకెళ్లడానికి అనుమతి**



**హైదరాబాద్, (డిడి9 వార్త):**
నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ అండర్ గ్రాడ్యుయేట్ 2026 పునఃపరీక్ష రాయబోతున్న తెలంగాణ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన తీపి కబురు అందించింది. పరీక్షా కేంద్రాలకు వెళ్లే విద్యార్థులందరికీ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మిగతా 2లో..

# పెట్రో ధరలపై కేంద్రం కీలక ప్రకటన

**ముడిచమురు దిగొచ్చినా తగ్గింపు సాధ్యం కాదు..**
**వివరణ ఇచ్చిన మంత్రి సురేష్ గోపి**
**దేశీయంగా ఇప్పుడే ఊరట లేదని వెల్లడి**
**హర్మూజ్ జలసంధిలో నౌకల రద్దీ..**
**భారత్‌కు చమురు రావడానికి మరింత సమయం**
**ఇంధన ధరల పెంపుతో రూ.3.94 మాత్రమే భారం**
**యుద్ధం వల్ల కేంద్రానికి రూ. 12,000 కోట్ల భారీ నష్టం**
**రాష్ట్ర ప్రభుత్వాల కంటే కేంద్రంపై భారం**
**అమెరికా - ఇరాన్ ఒప్పందంతో**
**పడిపోయిన చమురు ధరలు**



**న్యూఢిల్లీ, (డిడి9 వార్త):**
అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు (క్రూడాయిల్) ధరలు తగ్గినప్పటికీ, దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించడం సాధ్యం కాదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇరాన్ అమెరికా మధ్య కుదిరిన చారిత్రాత్మక శాంతి ఒప్పందం నేపథ్యంలో అంతర్జాతీయంగా చమురు ధరలు పతనమైన సంగతి తెలిసిందే. అయితే, ఈ తగ్గింపు ప్రయోజనాలు భారతీయ వినియోగదారులకు మిగతా 2లో..